మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

బుధవారం 7 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# గృహలక్ష్మి ఉన్నట్టా..? ఇందిరమ్మ వస్తున్నట్టా ?

## - లబ్ధిదారుల్లో ఆందోళన




**ఉండవెల్లి మేజర్ న్యూస్:** ఇంటి స్థలం ఉన్న పేదల గృహ నిర్మాణానికి మూడు లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇంతలో ఎన్నికలు ముగిసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. బి ఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేస్తామని హామీ ఇచ్చి విడుదల చేసిన జీవోలు అమలుతాయా? లేదా గృహలక్ష్మి పథకం ఏమవుతుందని ఆశ ఊహలైన లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

**నెరవేరని సొంతింటి కల :** బిఆర్ఎస్ హయాంలో రెండు పడక గదుల ఇల్లు మంజూరు ప్రతిపాదనలు ముందుకు సాగక ఆశ్రయం లేని కుటుంబాలు అవస్థలు పడ్డాయి. అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చొరవచూపి ఇళ్ల నిర్మాణాలకు ప్రయత్నించినా అడ్డంకులు ఎదురయ్యాయి. మండల కేంద్రంలో తప్ప అన్ని గ్రామాల్లో గృహాలు నిర్మించలేకపోయారు. నిర్మించిన ఇల్లు తక్కువగా, దరఖాస్తుదారుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ప్రభుత్వం విధానాన్ని మార్చుకుంది. ఇంటి స్థలం ఉన్నవారికి గృహలక్ష్మి పేరుతో రూ.3 లక్షలు మంజూరు చేయనట్లు ప్రకటించింది. నిర్మాణాలకు అనుకూలంగా మూడు విడతల్లో ఇవ్వాలని భావించింది. ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 10 శాతం, జనరల్ కేటగిరీలకు 20 శాతం, బీసీ, మైనార్టీలకు 50 శాతం రిజర్వు చేస్తూ అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల ముందు ఆగస్టులో దరఖాస్తులు స్వీకరించింది. గ్రామాల వారిగా వందల సంఖ్యలో దరఖాస్తుల అందాయి. అధికారులు వాటిని 20 రోజులపాటు పరిశీలించి మొదట విడత ఆధ్వర్యంలో గుర్తించారు. పనులు ప్రారంభించలోగా ఎన్నికల రావడం, ప్రభుత్వం మార్పుతో గృహలక్ష్మి పథకం అమలవుతుందా? లేదా తెలియని పరిస్థితి ఉందని లబ్ధిదారులు అంటున్నారు. **ఇందిరమ్మ ఇళ్లపై ఆశలు :** ఇల్లు లేని వారికి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో ఒకటిగా కాంగ్రెస్ ప్రకటించింది. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో గృహలక్ష్మి పథకం ఉంటుందా? ఉండదా? అనే ప్రశ్న లబ్ధిదారుల్లో మొదలైంది. ఇంటి స్థలము ఉన్నవారికి కూడా లబ్ధిదారుగా గుర్తించి నేరుగా రూ. 5 లక్షల మంజూరు చేస్తే ఇందిరమ్మ ఇళ్ల కల సాకారం అవుతుందని ఆశిస్తున్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికీ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని చేయూత పథకంలో భాగంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తుంది. మిగతా పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని ఆ పార్టీ నాయకులు ప్రకటించారు. అప్పటివరకు గృహలక్ష్మి పథకం పై స్పష్టత వచ్చే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు.

# మధ్యధలారీలను జైలుకు పంపేందుకైనా సిద్ధం

## - కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణిలో మంత్రి జూపల్లి



**పానగల్, మేజర్ న్యూస్ :** కళ్యాణ లక్ష్మి పథకం మంజురులో లబ్ధిదారులను మధ్యధలారీలు మోసం చేస్తే దళారీలను జైలుకు పంపే ఎందుకైనా సిద్ధమని ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిగా పూర్వస్తూ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పానగల్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నియోజకవర్గంలోని పానగల్, చిన్నంబావి, విపనగండ్ల మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దరఖాస్తులను మధ్యధలారీలు తీసుకువస్తే పని చేయవద్దని అధికారులకు మంత్రి ఆదేశించారు, లబ్ధిదారులు ఎవరిని కూడా ఆశ్రయించకుండా నేరుగా అధికారుల దగ్గరికి వెళ్లి పని చేయించుకోవాలని సూచించారు, నియోజకవర్గంలో పాటు ఇతర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చేవారు ఇకమీదట బోకేలు, పూలదండలు, శాలువాలు తీసుకురావద్దని మంత్రి సూచించారు, తనపై ఏమాత్రం అభిమానం ఉన్న బొకేలు గంటలకు బదులుగా విద్యాభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వాలని సూచించారు, గ్రామాలలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు విద్యాభివృద్ధి కోసం ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించాలని కోరారు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన రూ 10 10 కోట్ల నిధులలో కోటి రూపాయలు త్రాగునీటి కోసం మిగిలిన 9 కోట్లు విద్యాభివృద్ధి కోసం మాత్రమే కేటాయిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామం చేయాలన్నారు, అంతకుముందు కార్యక్రమానికి హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు, మూడు మండలాలకు చెందిన లబ్ధిదారులకు మంత్రి జూపల్లి చెక్కులను పంపిణీ చేశారు, అనంతరం మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ హైమావతి మూడు మండలాల తహసిల్దార్ లు, మాజీ జెడ్పిటిసి కేతపల్లి రవి మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ముంతా భాస్కర్ యాదవ్ వివిధ గ్రామాల నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** జిల్లాలో మెడికల్‌కళాశాలను ఏర్పాటు చేసేందుకు అవసరమైన అన్ని వసతి సౌకర్యాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద నిర్మిస్తున్న నూతన జిల్లా ఆస్పత్రి భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నూతన జిల్లా ఆస్పత్రి భవనంలోని రెండో అంతస్తులో 50 మందివిద్యార్థులతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి ప్రారంభించేందుకు కావాల్సిన తరగతి గదులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపన్యాసకుల గదులు, లైబ్రరీ, ల్యాబ్ లను ఏర్పాటు చేయాలన్నారు. మెడికల్ కళాశాల నిర్వహణకు కావలసిన అడ్మిన్ బ్లాక్, అనాటమీ డిపార్ట్మెంట్, ఫిజియాలజీ, బయో కెమిస్ట్, ల్యాబ్ లు, లెక్చర్ హాల్స్, ప్రొఫెసర్స్ రూమ్స్, ట్యూటర్ రూమ్స్, డెమో రూమ్స్ ను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధికారులతో మెడికల్ కళాశాల ఏర్పాటు, నిర్వహణ,

# ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణ చేసే వారిపై కఠిన చర్యలు

## - అక్రమంగా మొరం తరలిస్తున్న 4 టిప్పర్లు, 9 ట్రాక్టర్ లను పట్టుకున్న ప్రత్యేక పోలీస్ బృందాలు

## - జిల్లా ఎస్పీ రితి రాజ్







**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జిల్లా లో ఇసుక, పిడిఎస్ రైస్, మొరం, ఇతర వాటిని అక్రమ రవాణా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వాటి నియంత్రణకు జిల్లా లో ప్రత్యేక బృందాలు ఏర్పాటు అక్రమ రవాణను నియంత్రించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. జిల్లా లో సోమవారం రాత్రి అక్రమంగా మొరం తరలిస్తున్న నాలుగు టిప్పర్లు, 9 ట్రాక్టర్‌లను పోలీస్ ప్రత్యేక బృందాలు దాడి చేసి పట్టుకున్నయని, గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అనంతపూర్ గుట్టల నుండి మొరం ను తరలిస్తున్న 4 టిప్పర్ లను మరియు ఐజ పోలీస్ స్టేషన్ పరిధిలో మొరం ను తరలిస్తున్న 9 ట్రాక్టర్ లను ప్రత్యేక పోలీస్ బృందాలు నిఘా వేసి పట్టుకోని ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో వాటి పై కేసులు నమోదు చేయించడం ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గతంలో జిల్లా లో ఇసుక, పిడిఎస్, మొరం అక్రమ రవాణా చేసే వారి పై పలు కేసులు నమోదు చేసి, వాహనాలను, ప్రాపర్టీ నీ సీజ్ చేసి సంభందిత అధికారులకు అప్పగించడం జరిగిందని, గత నెల లో 72 క్వింటాల్ పిడిఎస్ రైస్ పట్టుకుని 6 కేసులు నమోదు చేశామని, ఈ నెల నుండి వాటిని జిల్లా లో సమూలంగా నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో బాగంగా జిల్లా స్థాయి లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిరంతర నిఘా ఉంచడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ బృందాలు గ్రామ స్థాయి నుండి రహస్య సమచారం సేకరించి అక్రమ రవాణా ను ఛేదించి కేసులు నమోదు చేయటం జరుగుతుందని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, మొరం ఇతర వాటిని అక్రమ రవాణ చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అలాంటి వారిపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఎస్పీ తెలిపారు.

# కాంగ్రెస్‌లో మన్నె జీవన్‌రెడ్డి చేరిక

## - ఢిల్లీలో మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కండువ కప్పుకున్న నేత
## - మారనున్న రాజకీయ సమీకరణలు
## - ప్రస్తుత బిఆర్‌యస్ ఎంపి రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకం



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు మన్నె శ్రీనివాస్‌రెడ్డి సోదరుని కుమారుడు టిటిడి కళ్యాణ మండపం డైరక్టర్ యువ పారిశ్రామిక వేత్త మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో గత కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి ఎట్టకేలకు తెరపడింది. మంగళవారం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గె సమక్షంలో ఢిల్లీలో యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పుకున్నాడు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జి. మధుసుధన్ రెడ్డి, అనురూద్‌రెడ్డి తదితరులు హాజరుకాగా వారి సమక్షంలో జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. తనతోపాటు జడ్చర్ల, మహబూబ్‌నగర్ నియోజకవర్గాల్లో వివిధ పార్టీలకు చెందిన అనేక నాయకులు, కార్యకర్తలు అనుచరులు కాంగ్రెస్‌లో త్వరలో చేరుతారని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈయన రాకతో జిల్లా కాంగ్రెస్ పార్టీలో తాజా రాజకీయ పరిమాణాలు సమీకరణాలు మారనున్నాయని విశ్లేషకులు అంటున్నారు. అయితే టిఆర్‌యస్ తరపున త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మన్నె జీవన్‌రెడ్డి పోటీ చేస్తారని విస్తృత ప్రచారం జరగగా అందుకు భిన్నంగా ఆయన కాంగ్రెస్ గూటికి చేరారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానానికి పోటీచేయాలని జీవన్‌రెడ్డి ఆశిస్తున్నారు. అయితే ఇదివరకే ఎఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే వంశిచంద్‌రెడ్డి పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాల్లో న్యాయ పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఇందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కూడా గ్రీన్ సిగ్నల్ తెలిపింది. జీవన్‌రెడ్డికి ఎంపి టికెట్ కాకున్నా ప్రాధాన్యత పదవి ఇవ్వవచ్చు అని కాంగ్రెస్ నాయకులు అంటారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహార ఇన్‌ఛార్జ్ కెసి వేణుగోపాల్‌ను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
7 ఫిబ్రవరి 2024

## మెడికల్ కళాశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

వసతి సౌకర్యాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ డి.ఎం.ఈ అకాడమిక్ శివప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రా%శీ% కిషన్, టీఎంఐఎస్డిసి ఈ.ఈ. జైపాల్ రెడ్డి, డి.ఈ. కృష్ణమూర్తి, ఏ.ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును సన్మానించిన బొంకూరు మాజీ సర్పంచ్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ నియోజకవర్గం, ఉండవెల్లి మండ లంలోని బొంకూరు గ్రామంలో సర్పంచు పదవి కాలం ముగిసిన సందర్భంగా మంగళవారం గ్రామ మాజీ సర్పంచు శ్రీలత భాస్కర్ రెడ్డి ఐదేళ్ల పదవి కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు గ్రామ కార్యదర్శి, అగ్రికల్చర్ ఆఫీసర్, వాటర్ మాన్, ఎఫ్ఏ, ఆశ వర్కర్స్,వార్డు మెంబర్లు, పంచాయతీ వర్కర్లకు, పూలమాలలతో శాలువాతో సన్మానించారు. వీరితోపాటు జర్నలిస్టు ఖాజావలి ని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ నియామకం : జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గానికి బలోపేతం చేయడానికి జడ్పీ చైర్మన్ మరియు గద్వాల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో బూత్ కమిటీల నియామకం జరుగుతున్న సందర్భంగా గద్వాల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ నియమకాల సందర్భంగా సరిత తిరుపతయ్య కి ఢిల్లీ వాలా పరమేష్ ఆధ్వర్యంలో 266,267 బూత్‌ల కమిటీలు నియమించిన పత్రాలను సమర్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఓబిసి సెల్ చైర్మన్ మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లారెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్ , జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ షేక్ జమాల్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇలియాస్, ఎస్.కె రఫీబ్ బదల్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 240 లిటర్ల కర్నాటక మద్యం పట్టివేత - ఎస్పీ రితిరాజ్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కర్నాటక రాష్ట్రం నుండి కర్నూల్ గుండా ఆంధ్ర ప్రదేశ్ కు షిఫ్ట్ కారులో తరలిస్తున్న కర్ణాటక మద్యం ను పక్క సమచారం తో గట్టు పోలీస్ లు నిఘా వేసి పట్టుకున్నారని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి షిఫ్ట్ కారులో ఏలాంటి అనుమతులు లేని కర్ణాటక మధ్యం ను గట్టు మండలం బల్గెర చెక్ పోస్టు గుండా ఆంధ్రప్రదేశ్ కు తరలిస్తున్నట్లు గట్టు పోలీసులకు నమ్మదగిన సమచారం మేరకు గట్టు ఎస్సై రామకృష్ణ, కానిస్టేబుల్ చంద్ర బాబు నాయుడు, ఇతర సిబ్బంది మంగళవారం తెల్లవారు జామున బల్గేర చెక్ పోస్టు వద్ద నిఘా ఉంచి వాహనాల తనిఖీలు చేపట్టగా కర్ణాటక రాష్ట్రం ఎర్రగిర నుండి బల్గెర చెక్ పోస్టు, కర్నూల్ మీదుగా ఆంద్ర ప్రదేశ్ కు తరలించేందుకు షిఫ్ట్ కారులో 20 కాటన్ లు (240 లీటర్లు) రూ.76,800 విలువ గల కర్ణాటక మధ్యం ను తీసుకెళ్తున్న వాహనాన్ని వ్యూహాత్మకంగా గుర్తించి పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సంఘటన పై మధ్యం ను తరలిస్తున్న కర్ణాటక రాష్ట్రం కు చెందిన సుదర్శన్, రాజ శేఖర్, నరేష్ ల పై మరియు ఒనర్ వెంకటేష్ పై కేసు నమోదు చేసి అట్టి వాహనాన్ని, మధ్యం ను సీజ్ చేయటం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వ అనుమతి ఉన్న షాప్ లలో ప్రభుత్వ అనుమతి ఉన్న మధ్యం కు మాత్రమే రవాణా, అమ్మకాలకు అనుమతి ఉన్నదని, ఇతర ఎలాంటి అక్రమ రవాణకు జిల్లా లో అవకాశం లేదని ఇలాంటి వాటి పై పోలీస్ శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# కన్నుల పండుగలా ఈదమ్మ సిడే రథోత్సవం

### - జాతరకు పోటెత్తిన భక్తులు - హాజరైన మంత్రి జూపల్లి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి





**పానగల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో ఈదమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా మంగళవారం సిడే రథోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. ఈదమ్మ తల్లిని దర్శించుకునేందుకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా తో పాటు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు, ఈదమ్మ దేవతకు బోనాల రూపంలో నైవేద్యాన్ని సమర్పించి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు, జాతర ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మీ కుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఆలయ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను చేశారు, ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వనపర్తి సిఐ నాగభూషణ రావు పానగల్ ఎస్ఐ వేణు ఆధ్వర్యంలో 8 మంది ఎస్ఐలు 50 మంది పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు, సిడే రథంపై నుంచి పూజారి నాగన్న భక్తులకు దర్శనమిచ్చారు, జాతర ఉత్సవాలకు వచ్చే భక్తుల కోసం వ్యాపారులు వందల సంఖ్యలో రంగులరాట్నం, మిఠాయి, ఆట వస్తువుల గుడారాలను ఏర్పాటు చేశారు, పానగల్ మండల పరిషత్ అధ్యక్షుడు మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసి హైమావతి, తాహసిల్దార్ అశోక్, స్థానిక నాయకులు తదితరులు జాతర ఉత్సవాలలో పాల్గొని ఈదమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈదమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పానగల్ మండల కేంద్రంలో జరిగిన ఈదమ్మ జాతర ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి ఎమ్మెల్యే తుడి మెగారెడ్డిలు పాల్గొన్నారు. పానగల్ గ్రామం నుంచి జాతర ఉత్సవాలు జరుగుతున్న ఈదమ్మ గుడి వరకు భక్తులతో కలిసి మంత్రి ఎమ్మెల్యేలు నడిచారు, జాతరకు వచ్చిన భక్తులు ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మంత్రి జూపల్లి కృష్ణారావు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డిలు సందడి చేశారు,వారి వెంట మాజీ జెడ్పిటిసి కేతపల్లి రవి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, ఎంపీటీసీ హైమావతి నాయకులు ముంతా భాస్కర్ యాదవ్, బ్రహ్మయ్య, రాము యాదవ్, నరేందర్ గౌడ్, లింగాల స్వామి పస్పుల నర్సిహ్మా, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలవిద్యలోక్రీడలు భాగం కావాలి - డీఈవో గోవిందరాజులు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వ్యాయామ విద్యతో శారీరకంగా, మానసికంగా బలిష్టంగా తీర్చిదిద్దే వ్యాయామ విద్యకు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతిరోజు తప్పనిసరిగా కాల నిర్ణయ పట్టికలో చోటు కల్పించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యం గోవిందరాజులు అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో జిల్లా యందలి వ్యాయామ ఉపాధ్యాయులతో పాఠశాల క్రీడలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ గోవిందరాజులు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువులంటే కేవలం పుస్తకాలతో కుస్తీ పట్టడం కాదు అని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంపూర్ణ ఎదుగుదలకు బాటలు పరిచే పాఠశాల స్థాయిలోనే క్రీడలు, ఆటలు ఆడటం ద్వారా బృంద స్ఫూర్తి, సహనం, చురుకుదనం, ఏకాగ్రత, పోరాట పటిమ, క్రమశిక్షణ, కొత్తగా ఆలోచించడం వంటి లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన చెప్పారు. గ్రామీణ స్థాయి విద్యార్థుల్లో ఇమిడి ఉండే క్రీడా ప్రతిభను వెలికి తీసే పనిని వ్యాయామ ఉపాధ్యాయులు తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించి పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇటీవలే నిర్వహించిన పాఠశాల క్రీడల్లో విద్యార్థులు మంచి క్రీడా ప్రతిభను చూపేలా పనిచేసిన జిల్లా పాఠశాల క్రీడల సెక్రటరీ పాండును, వ్యాయామ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడల్లో వ్యాయామ ఉపాధ్యాయుల పనితీరును ఆయన అభినందించారు. ఇటీవల మరణించిన మాజీ ఎస్జీఎఫ్ సెక్రటరీ దుర్గం ప్రసాద్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి, ఆయన హయాంలో పాఠశాల క్రీడలను అభివృద్ధి పరిచిన అంశాల పట్ల చర్చించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి సీతారాం నాయక్, జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నిరంజన్ యాదవ్, సామ రమేష్, వెంకటయ్య, పురంచంద్ లక్ష్మణ్, నరేందర్ నాయక్ వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు : మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్, మేజర్‌న్యూస్:** రాజకీయాలక తీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సంక్షేమ ఫలాలు అందుతాయని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. మంగళవారం మఖ్తల్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 151, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను జడ్పీ చైర్ పర్సన్ వనజా ఆంజనేయులు గౌడ్‌తో కలిసి లబ్దిదారులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో సీఎం రేవంత్ రెడ్డి రెండు గ్యారెంటీలు మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంపు అమలు చేశామని అన్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో మరో రెండు గ్యారెంటీలు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలో తాము హామీ ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మఖ్తల్ తహసిల్దార్ సువర్ణరాజ్, ఆర్ఐ భూపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ గోలపల్లి శంకరమ్మ, ఎంపీటీసీ తిమ్మప్ప, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేశ్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, నేతలు కోళ్ళ వెంకటేష్, కట్టా సురేశ్ గుప్తా, వల్లంపల్లి లక్ష్మణ్, కుర్మయ్య గౌడ్, బి.వెంకటేశ్, శివరాం రెడ్డి, నగేశ్, నూరుద్దీన్, రెహమాన్, ఫయాజ్, కావలి రాజేందర్, వాకిటి శ్యామ్, పెద్దింటి మల్లేశ్, కల్లూరి గోవర్ధన్, సురేందర్ గౌడ్, గుంతలి రవి, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి కుటుంబాలతో సంతోషంగా ఉండండి

### - డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదు మందికి జరిమానా విధించిన అల్లంపూర్ కోర్టు జడ్జి - అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** వాహనం నడిపే ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ తమ కుటుంబాలతో సంతోషంగా ఉండాలని అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదు మందికి జైలు శిక్ష జరిమానా... మద్యం సేవించి వాహనం నడిపిన 5 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఐదు మందికి జరిమానా జైలు శిక్షను అల్లంపూర్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కమలాపురం కవిత విధించారని అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు తెలిపారు.(1). షేక్ ఇక్బాల్ కు 2000 జరిమానా రెండు రోజులపాటు జైలు శిక్ష (2). బోయ నాగరాజు 2000 జరిమానా మూడు రోజులపాటు జైలు శిక్ష(3). కావేటి జ్ఞానేంద్రుడు 2000 జరిమానా ఏడు రోజులు జైలు శిక్ష(4). కాలువల బాలకృష్ణ 2000 జరిమానా మూడు రోజులు జైలు శిక్ష(5). కురువ మద్దిలేటి 2000 జరిమానా నాలుగు రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందని అలంపూర్ ఎస్సై ఏ. నాగరాజు తెలిపారు. మండలంలోని ఎవరైనా మద్యం సేవించి వాహనం నడుపుతే పోలీసుల తనిఖీ చేసే సమయంలో పట్టుబడితే ఎవరిని ఉపేక్షించే ది లేదని ప్రతి ఒక్కరు మద్యం సేవించకుండా వాహనాన్ని నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించి వాహనాన్ని నడపాలని వాహనదారులకు ప్రజలకు ఎస్ఐ సూచించారు.

## మీటర్ రీడర్ కార్మికులను అర్టిజన్‌గా గుర్తించాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మీటర్ రీడర్ కార్మికులను అర్టిజన్‌గా గుర్తించాలంటూ జోగులాంబ గద్వాల జిల్లా విద్యుత్ శాఖలో పని చేస్తున్న మీటర్ రీడర్ కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం బంద్ నిర్వహిస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీటర్ రీడర్ కార్మికులు మాట్లాడుతూ.. గత 20 ఏళ్ళుగా విద్యుత్ శాఖలో విద్యుత్ మీటర్ రీడింగ్ తీస్తున్నామన్నారు. గృహ జ్యోతి లో భాగంగా మాకు పని భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, రేషన్ కార్డ్ నెంబర్, నమోదు చేయడంలో పని భారం పడిందన్నారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలో సైతం ప్రాణాలకు తెగించి పని చేశామన్నారు. కాని మాకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. మా బ్రతుకులు మారతాయని ఎదురుచూస్తున్న మాకు నిరాశే మిగిలిందని, ఇప్పటివరకు కనీస వేతనం అందడం లేదని వాపోయారు. విద్యుత్ శాఖలో మీటర్ రీడర్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా 2వేల మంది పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి మాకు అర్టిజన్ గా గుర్తించాలని కోరారు.

## సౌత్ జోన్ కర్రసాము పోటీలలో ఉత్తమ ప్రతిభ చాటిన ఐజ విద్యార్థులు



**అయిజ మేజర్ న్యూస్ :** సోమవారం రోజున నెల్లూరులో జరిగిన మొదటి సౌత్ జోన్ కర్రసాము పోటీలలో గెలుపొందిన విద్యార్థుల నీ మంగళవారం మాస్టర్ మధు ఐజ పట్టణానికి చెందిన తాయిక్వాండో కరాటే విద్యార్థులు ప్రతిభ చాటి న దివ్య రచన, దీపక్ తేజులు రెండు పసిడి పథకాలు, ప్రణతి, రాహేలులు రెండు రజత పథకాలు, ప్రణవ్, విక్రం, విజయ్, సాయి, షాహిన్, కోమలి, మొయినా బేగం, హేమాంశ, మానస ,అవంతిక, 10 కాంక్ష పథకాలు సాధించడం అభినందనీయమని సీనియర్ మాస్టర్స్ మధు కుమార్ రమేష్ సుదీర్ఘ తెలిపారు. ఈ పోటీలలో పథకాలు సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో ఇలాంటి పథకంలో మరెన్నో సాధించి అయితే పట్టణానికి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ల తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## వయోవృద్ధుల సమస్యలకు ఫోరం అండగా ఉంటుంది

### - జిల్లా వయో వృద్ధుల ఫోరం ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం




**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** వయో వృద్ధుల సమస్యలను పరిష్కరించేందుకు వయో వృద్ధుల ఫోరం కమిటీ అండగా వుంటుంది అని జిల్లా వయో వృద్ధుల ఫోరం ప్రధాన కార్యదర్శి నస్కంటి నాగభూషణం అన్నారు.మంగళవారం మండల కేంద్రము లోని వయో వృద్ధుల ఫోరం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.వృద్ధులకు తమ పిల్లలు పట్టించుకోవడం, దాడులు చేయడం లాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు.ప్రభుత్వం వయో వృద్ధుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567ను ఫీల్డ్ రెస్పాన్సిబుల్ ను ఏర్పాటు చేశారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఫోరం కమిటీ అధ్యక్షుడు చిగుళ్ళ పల్లి నర్సింహులు ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ వెంకటేష్వరప్ప శివసామి వేణునాధం పండరీనాథ్ చంద్రశేఖర్ భీమయ్య రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ డైరీ ఆవిష్కరణ



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మండలం ఎమ్మార్వో ఎన్ జ్యోతి వడ్డేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కేవీపీఎస్ డైరీని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాశపోపు రాజు రిటైడు ఉద్యోగుల సంఘం నాయకులు ఆరు సామేలు కెవిపిఎస్ సంఘం రాజోలి రామకృష్ణారెడ్డి ఎదవ కృష్ణారెడ్డి అధ్యక్షులు ఆర్ విజయ్ కుమార్ గట్టు మండలం కార్యదర్శి కర్రెప్ప బుచ్చన్న రాష్ట్ర నాయకులు ఏ పరంజ్యోతి లక్ష్మారెడ్డి సంజీవరాజు శేఖర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే నోటాకు వేసినట్లే

**- మాఫియాలు జెండాలు మారుస్తున్నారు - సంస్థాగత బలోపేతంకే పార్లమెంట్ స్థాయిలో సమావేశాలు**

**- భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం - మధ్యప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఇన్చార్జ్ మురళీధర్ రావు**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ కు ఓటు వేస్తే నోటాకు ఓటు వేసినట్టేనని కాంగ్రెస్ పార్టీ అస్తిత్వంలో ఉందని బిజెపి 400 స్థానాల్లోల విజయం సాధిస్తుందని ముచ్చటగా మూడోసారి ప్రధాని మోదీ బాధ్యతలు చేపడతారని మధ్యప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఇన్చార్జ్ మురళీధర్ రావు ధీమా వ్యక్తం చేశారు మంగళవారం జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన ప్రభాస్ యోజన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకుంటుందని అదేవిధంగా అత్యధికంగా భారతీయ జనతా పార్టీకి ఓటు బ్యాంకు పెరుగుతుందని అన్నారు ఒక ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మాణాత్మకమైన హామీలను మర్చిపోయి స్థాయి మరిచి బూతు పురాణాలతో పదాలలో పిహెచ్ డి చేసేస్థాయిలో కాంగ్రెస్ ఉందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రా అభివృద్ధికి వివక్ష లేకుండా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని అన్నారు .పది సంవత్సరాల కాలంలో భారతీయ జనతా పార్టీ ఎక్కడ లొంగకుండా అవినీతికి స్దానం లేకుండ పనిచేస్తుందని అన్నారు దేశంలో అనేక సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న నిర్ణయాలను దశాబ్ద కాలంలో ప్రధాని మోదీ పరిష్కరించారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు దేశంలో అవినీతి లేకుండా స్థిరంగా ప్రభుత్వాన్ని నడిపించిన ఘనత మోడీ సర్కార్ దే అని అన్నారు స్థిరమైన ప్రభుత్వం బలమైన నాయకత్వం మోది ప్రభు త్వమేనని అన్నారు అంతర్గత ఉగ్రవాదం దేశవ్యాప్తంగా నక్సలిజం అన్ని అణచివేసి భద్రత కలిగించింది భరోసా ఇచ్చింది మోడీ ప్రభుత్వంమే అన్నారు మోడీకి వ్యతిరేకంగావున్న కాంగ్రెస్ జాతీయస్థాయిలో అత్యంత బలహీనంగా ఉందని ఆయన గుర్తు చేశారు రాహుల్ గాంధి చేసేది భారత్ జోడో యాత్ర కాదని అది భారత్ తోడో యాత్ర అని అన్నఅన్నారు వ్యతిరేకులకు, హిందు వ్యతిరేకులకు, కాంగ్రెస్ పార్టీ వారాధి అని విమర్శించారు. ఈ సమావేశంలో ఆయనతోపాటు నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్నేని సుధాకర్ రావు, జాతీయ నాయకులు టి.ఆచారి, మరియు దిలీపాచారి తదితరులు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యత : బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి



**గద్వాల మేజర్‌న్యూస్:** గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ శక్తి వందన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 10 నుండి25 తేదీ వరకు మహిళా స్వయం సహాయక స్వచ్ఛంద సంస్థలను చేరుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మహిళలకు స్వయం స్వచ్ఛంద సహకారాలు వివరించాలని అన్నారు. శక్తివంతమైన అభియాన్ కార్యక్రమానికి జిల్లా కమిటీలు,మండల కమిటీలు, పూర్తి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాలుగు కోట్ల పైగా ఆవాస్ యోజన కింద మంజూరు చేశారని అన్నారు. మహిళలకు ఉజ్వల గ్యాస్ పథకం ద్వారా 10 కోట్ల పైగా గ్యాస్ కనెక్షన్ ఇచ్చారని చట్టసభలో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. ఈనెల 25వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే మహిళా సమ్మేళనం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ లో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డికె. స్నిగ్ధా రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు క్రిష్ణ వేణి,పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు,రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి శ్రీను, జిల్లా మహిళ కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షుడు భూషముని ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు భూషముని ఆంజనేయులు అన్నారు. మంగళవారం సిఐటియు కల్వకుర్తి మండల విస్తృత స్థాయి సమావేశం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు, ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు. మాట్లాడుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని సిఐటియు అనుబంధం సంఘాల కార్మికులకు విజ్ఞప్తి చేశారు, కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని కార్మిక వర్గం, మధ్యతరగతి ప్రజలు, రైతులు, వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని, దేశ సంపదంత బడా కార్పొరేట్లకు దోచి పెట్టే దాంట్లో ముందుందనీ మండిపడ్డారు. అంబానీ, ఆదని ల ఆస్తులు పెరిగాయని సామాన్య ప్రజలకు ఒరిగిందేమీలేదని రాబోయే రోజుల్లో బిజెపిని గద్దె దించేదాక కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో వంగూరు మండల సిఐటియు కార్యదర్శి శివరాములు, వెల్దండ మండల కన్వీనర్ మాసమ్మ, జిల్లా అధ్యయన కమిటీ కన్వీనర్ ఏపీ మల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు. ఎల్ఐసిఐసిఈయు కల్వకుర్తి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం నాయకురాళ్లు జహెద, నిర్మల, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ ఆయల సంఘం నాయకురాలు అలివేలు, వివో ఎ సంఘం జిల్లా నాయకులు రామస్వామి, సివిల్ సప్లై హమాలీ యూనియన్ యాదయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, కిషోర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాదయ్య, పడకంటి రాజు, ఎల్ఐసి యూనియన్ వీరయ్య, సిపిఎం నాయకులు బక్కయ్య గుండమ్మ తదితరులు ఉన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణ అవగాహన సదస్సులో ఐజ ఎస్సై నరేష్ కుమార్



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా పట్టణ పరిధిలోని అక్షర పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బాలల హక్కుల పరిరక్షణ అవగాహన సదస్సులో ఐజ ఎస్సై మరియు బాలల పరిరక్షణ విభాగం అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల సంరక్షణ అందరి బాధ్యత బాలల హక్కులను విస్మరించకుండా పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఎస్ఐ నరేష్ కుమార్ అన్నారు. బాలల హక్కుల పరిరక్షణ నిమిత్తం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి విద్యార్థులకు వివరిస్తూ ఫోక్సో చట్టం అమలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల హక్కుల పరిరక్షణ విభాగం పనితీరు బాలన ఆరోగ్యం విద్య ఇతర అంశాలలో విద్యార్థులకు అవగాహన కలిగించారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా బాలల హక్కులల్లో వారి విద్య ఆరోగ్యం సంక్షేమం అభివృద్ధికి ఆస్కారం కలుగుతుందన్నారు బాలలతో పని చేయించకుండా వారు చదువుకునేలా హక్కులను కాపాడాలన్నారు నిర్లక్ష్యానికి గురైన పిల్లల జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎక్కడైనా కానీ మీకు ర్యాగింగ్ చేస్తున్నట్టు కనిపించిన మీరు ర్యాగింగ్ లో భాగమైన ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేందర్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

## గ్రామీణబంద్‌ను జయప్రదం చేయండి

### - స్వామినాథన్ కమిటీ సిఫారసును అమలుచేయండి
### - రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి



**వీపనగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నేల 16న జరిగే గ్రామీణ కార్మికుల బంద్‌ను జయ ప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి. బాల్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని గోపల్ దిన్నె గ్రామంలో బంద్ సందర్భంగా నిర్వహించే కార్మికుల సమ్మేళనం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. బాల్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక. మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాదాయం పడిపోయి పేదల సంఖ్య పెరిగిందన్నారు. స్వామి నాథన్ కమిటీ సిపారసు ప్రకారం రైతుల పెట్టుబడికి యాభై శాతం కలిపి మద్దత్తు ధరకు చట్టభద్దత కల్పించి పేద మధ్యతరగతి రైతులందరికి ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు. ఉపాధిహామీ పనిదినాలను రెండు వందలకు పెంచుతూ రోజుకూలీ ఎనిమిది వందలు ఇవ్వాలన్నారు. అరవై ఏళ్ళు పైబడిన రైతులకు పెన్సషన్ ఇవ్వాలి అని అయన అన్నారు. కార్యక్రంలో నాయకులు భాస్కర్. జితేందర్. కిరణ్ ప్రజా సంఘాల నాయకులు చంద్రయ్య. రాముడు. కిష్టన్న పాల్గొన్నారు.

## విజయవంతంమైనపుడ్ ఫెస్టివల్




**నాగర్‌కర్నూలు** జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల ప్రభుత్వ డిగ్రీ %ఢ% పిజి (ఆర్ట్స్ అండ్‌కామర్స్) కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగింది. ఫెస్టివల్‌లో దాదాపుగా 50 స్టాల్స్ లలో వివిధ ఆహార పదార్థాలు మరియు 20 రకాల గేమ్స్‌ను కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రారంభానికి ముఖ్యఅతిథిగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి పాల్గొని వివిధ రుచులను ఆస్వాదించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మధుసూదన్ శర్మ కళాశాల సమస్యలను యం.ఎల్.ఏ కూచుకుల్ల రాజేష్ రెడ్డికి విన్నవించగ కచ్చితంగా విద్యాభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇస్తూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత శక్తి మరియు బిజినెస్ డెవలప్‌మెంట్ స్కిల్స్ వెలికి తీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్ల ఈశ్వర్ రెడ్డి,కౌన్సిలర్లు జక్క రాజుకుమార్ రెడ్డి,తీగల సునేంద్ర, వివిధ వార్డుల కౌన్సిలర్లు కాంగ్రెసు కార్యకర్తలు వివిధ కళాశాలల అధ్యాపక బృందం మరియు కళాశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్ వారిని సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు షెక్షావాలి



**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ పట్టణ పరిధిలో భారత అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడు యాత్ర సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీ( తిక్క వీరేశ్వర స్వామి ప్రీమియర్ లీగ్)కు అయిజ పట్టణ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను కరస్పాండెంట్లను ప్రిన్సిపాల్‌లను టోర్నీకి ప్రత్యేక ఆహ్వానితులుగా పిలిచి వారిని ఒక్కొక్కరిగా గౌరవార్థం మేమెంటో శాలువాలతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శిక్షావల్లి మాట్లాడుతూ దేశంలో పాలన మారాలంటే అధికారులు మారాలని అధికారులు మారాలంటే కాంగ్రెస్కు గెలిపించాలని కాంగ్రెస్కు గెలిపిస్తే యువతకు ప్రతి ఒక్కరికి అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు యువకులు తప్పకుండా ఆట పోటీలలో రాణిస్తూ సరైన మెలకువలు నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులతో పాటు పాఠశాలల యాజమాన్యాలు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీల అభివృద్ధిలో ప్రత్యేక అధికారుల దే కీలక పాత్ర

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సర్పంచ్ పదవి కాలం ముగిసినప్పట్టి నుండి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 2వ తేదీ నుంచి బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు గ్రామ ప్రజల మన్ననలు పొంది, గ్రామపంచాయతీల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ప్రస్తుత జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయా భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారిని ఉష, డిఆర్డిఏ పిడి నర్సింగరావులతో కలిసి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్టంపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ విధులు కేటాయించబడిన ప్రత్యేక అధికారులు గ్రామ ప్రజల మన్ననలు పొందుతూ జవాబుదారితనంతో వ్యవహరించాలని, నూతన పంచాయతీరాజ్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధిలో భాగంగా పారిశుద్ధ్యం, నర్సరీ, త్రాగునీరు, విద్యుద్దీపాలు, మురుగుకాలువలు, అంతర్గత రహదారుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పంచాయతీ ఎన్నికలు జరిగే వరకు ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో గ్రామపంచాయతీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం లోని పిచ్చి మొక్కలను తొలగించాలని, ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతుందని, ఈ క్రమంలో ప్రత్యేక అధికారులకు వారి పరిధిలోని గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహన కలుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పంచాయతీ చట్టం 2018 నీ అనుసరించి చేయవలసిన కార్యక్రమాలు అన్నింటిని సవివరంగా అధికారులకు తెలిపారు తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యము, ఉపాధి హామీ పథకము, వీధిలైట్లు ,మంచినీటి సౌకర్యం హరితహారం, లాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ప్రత్యేక అధికారులు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్థాయిలో ఏ ఒక్క ఇంటికి తాగు నీటి సమస్య లేకుండా చూడాలని ఆదేశించారు. పారిశుధ్య వారోత్సవంలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రజలను భాగస్వామ్యం చేయాలని ఆయన కోరారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, నర్సరీల పర్యవేక్షణ, సెగ్రిగేశన్ షెడ్, ఉపాధిహామీ వంటి అన్ని కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 100% టాక్స్ కలెక్ట్ చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శుల సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, అధికారుల పాలన ప్రజలు మెచ్చేటట్లు ఉండాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 461 గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువశక్తి ఫౌండేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి యువశక్తి ఫౌండేషన్ క్యాలెండర్, లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా యువశక్తి ఫౌండేషన్ చేస్తున్న సేవలను నిత్యం తను మీడియాలో ప్రత్యక్షంగా చూస్తున్నానని, యువశక్తి ఫౌండేషన్ సేవలు అద్భుతం అని ఎమ్మెల్యే అభినందించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ నియోజకవర్గానికి సంబంధించి చాలా మందికి రక్తదానంతో పాటు పేద విద్యార్థులకు చదువుకు అండగా నిలిచామని ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి యువశక్తి ఫౌండేషన్‌కు మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, స్టేట్ ప్రధాన కార్యదర్శి ప్రేమ్,స్టేట్ ప్రెసిడెంట్ గోబ్బురు నవీన్, ఫౌండేషన్ స్టేట్ ప్రధాన కార్యదర్శి రవికుమార్ ,గణేష్, శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ , వైస్ ప్రెసిడెంట్ చందు, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, బాలకృష్ణ,పాల్గొన్నారు.

## విద్యార్థులు జీవిత లక్ష్యంపై దృష్టి సారించాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేటమేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా ప్రణాళికా ప్రకారం ఒక గోల్ ఏర్పాటు చేసుకొని దానికి అనుగుణంగా చదువుతూ ముందుకు వెళ్లాలన్నారు. జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎన్నో ప్రాబ్లమ్స్ వస్తూ ఉంటాయని వాటిని లెక్కచేయకుండా మన లక్ష్యంపై దృష్టి సారించి విజయం సాధించాలన్నారు. జిల్లాలో ప్రతి కళాశాలలో యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని ప్రతి స్కూలు కళాశాలలో ఫిర్యాదుల బాక్స్ లు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యార్థులు ఎలాంటి ఫిర్యాదులు ఉన్న ఆ బాక్స్ లో వేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచి అట్టి ఫిర్యాదులపై ఎంక్వయిరీ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కళాశాలకు వచ్చిపోయే సమయంలో ఆకతాయిలు వేధిస్తే వెంటనే 100 డయల్ కు లేదా జిల్లా షి టీమ్ %చీశీ%. 8712670398 సమాచారం ఇవ్వాలని వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని వారి పై ఎంక్వయిరీ చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంజరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క పౌరుడు యూనిఫామ్ లేని పోలీసే అని గుర్తించుకోవాలని అన్నారు. ప్రజలు, మహిళలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో మఫ్టీలో షి టీమ్ పోలీసులు తిరుగుతూ మహిళల అగ్యాత్యాలు జరగకుండా చూస్తుంటారని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు ఆన్లైన్ మోసాలు, బ్యాంకు సేవల మోసాలు, లోన్స్ అప్స్, వాట్సాప్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, ఫేక్ విడియో కాల్స్ మొదలగు వాటి పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాలో గుర్తు తెలియని వారితో చాటింగ్ చేయవద్దని ఇతరులు పెట్టే మెసేజ్లకు స్పందించవద్దని సూచించారు. ఆన్లైన్ వేధింపులు బ్లాక్మెయిల్ చేయడం వంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి అడ్డుకట్ట వేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలాగే సోషల్ మీడియాలో ఎక్కువ సమయం గడిపి తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండ కెరీర్ పై దృష్టి సారించాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులు రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని ముఖ్యంగా విద్యార్థులు బైక్స్ నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, రాష్ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి కే సత్యనారాయణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జి రంగారెడ్డి, నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు పోలీస్ కళాబృందం సురేందర్, శేఖర్, లింగన్న, కళ్యాణి, షీ టీం పోలీసులు శ్రీదేవి , బల్ రాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం



**నారాయణపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు నా బార్డ్ వారి సౌజన్యం తో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా కార్యక్రమం నారాయణ పేట బ్రాంచ్ బ్యాంక్ లలో ఉండేటటువంటి స్కీమ్స్ తోపాటు, లోన్స్ గురించి, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన సామాజిక భద్రత పథకాలు ఇన్సురెన్స్, పొదుపు సంఘలు సైబర్ నేరాల గురించి పగిడిమర్రి గ్రామ ప్రజలకు అర్థమయ్యే రీతిలో కళాకారులూ మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా పాటల ద్వారా తెలియచేశరు కార్యక్రమములో %ఖీూజ% కౌన్సిలర్ సురేష్ రెడ్డి మేనేజర్ సతీష్ కుమార్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది మరియు హాజరుఅయ్యారు.

## సంకలమద్దిలో ఎన్ఎస్‌యుఐ నూతన కమిటీ ఎన్నిక



**మూసాపేట్ మేజర్ న్యూస్:** సంకల్‌మద్ది గ్రామంలో మంగళ వారం మహబూబ్నగర్ జిల్లా ఎన్ఎస్‌యుఐ జనరల్ సెక్రెటరీ కే అజయ్ మరియు మూసాపేట్ మండల ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో ఆదర్శ మహిళా సంఘం సెంటర్ దగ్గర నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంకల్ మద్ది గ్రామ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడుగా మనోహర్, ఉపాధ్యక్షుడిగా ఎండి సాదిక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రత్నయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధు, గౌతమ్, రాము, చంద్రశేఖర్, శ్రీనివాసులు ప్రవీణ్ కుమార్ ,మేదరి శంకర్, భాను ప్రకాష్, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ యాత్రను విజయవంతం చేద్దాం

### - న్యాయయాత్రకు మంత్రి పొంగులేటి రాక



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్ర ఫిబ్రవరి 8న గురువారం సాయంత్రం నాలుగు గంటలకు కొత్తకోట మదర్ థెరిస్సా చౌరస్తా నుండి పాదయాత్ర ప్రారంభం అవుతుందని కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, పట్టణ అధ్యక్షుడు పి శ్రీనివాసులు తెలిపారు. కొత్తకోట మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ, బాబు జగ్జీవన్ రామ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం గాంధీ చౌరస్తాలో న్యాయ యాత్ర ప్రచార రథం నుండి ప్రజలను ఉద్దేశించి రెవెన్యూ,సమాచార,ప్రసార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీ చందర్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ప్రసంగిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళామణులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పెద్ద ఎత్తున తరలివచ్చి న్యాయ యాత్రను విజయవంతం చేయాలని వారు కోరారు.

## జిల్లా ఎస్పీ ఏఐటీయుసీ డైరీ ఆవిష్కరణ



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ 2024వ సంవత్సర డైరీని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ చేతుల మీదుగా. ఏఐటియుటిసి డైరీని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీనివాస్ వెంకటేష్ రాజరెడ్డి సీనియర్ పాత్రికే యులు యాదయ్య పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని బీసీ బాలుర గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను, అదనపు గదుల నిర్మాణం, తదితర మౌలిక వసతులు చేపట్టాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని ప్రిన్సిపల్ తెలిపారు, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, రాములు, రాకేష్ శర్మ, నాయకులు శాన్వా జ్‌ఖాన్, రాంరెడ్డి ఉన్నారు.

## నిందుతునికి అరేళ్ళ జైలు రెండువేల జరిమానా

**వీపనగండ్ల, మేజర్ న్యూస్ :** వీపనగండ్లకు చెందిన దయ్యపు శివ కు అరేళ్ళ జైలుశిక్ష రెండూవేల జరిమానను వనపర్తి సివిల్ కోర్ట్ మేజిస్ట్రేట్ రజిని కేసు విచారణ అనంతరం విధించినట్లు వీపనగండ్ల ఎస్ఐ రవిప్రకాష్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వీపనగండ్ల కు చెందిన దయ్యపు శివ మంతటి గ్రామానికి చెందిన శివమ్మను కులాంతర వివాహం చేసుకొన్నాడు. కొన్ని సంవత్సరాలు వీరి దాంపత్య జీవితం అన్యోన్యంగా సాగింది. తాగుడుకి బానిస ఐన శివ భార్యను వరకట్నం తేవాలని ఇబ్బంది పెడుతూ వేధించడం మొదలుపెట్టాడు. చివరకు వేధింపులు తలలేక ఆత్మహత్య చేసుకోవలనుకుంది. 2019లో ఇంట్లోనే వంటిపై కిరోసిన్ పోసుకోని నిప్పంటిచుకోంది. ఇన్నేళ్లకు కేసు విచారణ అనంతరం ఐపిసి సెక్షన్ 306. 498క్రింద పైశిక్ష విధించినట్లు ఎస్ఐ రవిప్రకాష్ తెలిపారు.

## ఆడపడుచులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**కృష్ణ మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఆడపడుచులకు అన్ని రంగాల్లో అండగా ఉంటూ అందుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. కృష్ణ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళ వారం కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని లబ్ధిదారులకు 72 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మీ కొండంత భరోసా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించిన కళ్యాణ లక్ష్మీ కానుకగా లక్ష రూపాయలు అదనంగా తులం బంగారం ఆడపడుచు పెళ్లి పందిరిలోనే అందించే కార్యక్రమం త్వరలో సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని వచ్చే నెలలో ఆరు గ్యారెంటీలో భాగంగా మరో రెండు గ్యారెంటీలు అమలుకు సిద్ధమని రూ 500 కే గ్యాస్ సిలిండర్, ప్రతి నెలా 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్ అందించనున్నట్లు సన్నాహాలు చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో గడపగడపకు అనేక సంక్షేమ పథకాలు సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్, మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపిడిఓ యశోదమ్మ, సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డి,ఎంపిఒ రామన్న, గిర్దవార్ అమర్నాథ్ రెడ్డి, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ్, మాగనూర్ అద్యక్షులు ఆనంద్ గౌడ్, యువజన అధ్యక్షులు పల్లె సురేష్, వీరేంద్ర పాటిల్, శ్రీనివాసులు, శివకుమార్, ఆంజనేయులు గౌడ్, మహేష్, నాగప్ప, సినియార్ నాయకులు, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం - జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో ఈ నెల 12వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్సు సమావేశం మందిరంలో నిర్వహించిన టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన జరగనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, అంగన్ వాడి సెంటర్లు, కళాశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించే విధంగా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని గ్రామాలలో టాంటాం ద్వారా ప్రజలకు అవగహన కల్పించాలన్నారు. ఈనెల 19వ తేదీలోగా జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులందరికీ 100 శాతం నివారణ మాత్రలు అందించే లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సంవత్సరం 1 నుండి 19 సంవత్సరాల వయసు వరకు రెండుసార్లు మాత్రలు అందించడం జరుగుతుందని, 2 సంవత్సరాల వయసు లోపు వారికి అర మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల వయసు వారికి 1 మాత్ర అందించడం జరుగుతుందని తెలిపారు. మాత్ర వేసుకునే ముందు విద్యార్థులు భోజనం చేసే విధంగా ఉపాధ్యాయులు, అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శశికళ, డాక్టర్ సిద్దప్ప, జిల్లా ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ హృదయరాజు, డిపి ఓ శ్యాం సుందర్, శిశు సంక్షేమ శాఖ అధికారి ముసాయిదాబేగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి గ్రామపంచాయతీ వర్కర్స్ పర్మినెంట్ కై పోరాడుదాం

### - ఐ.ఎఫ్.టి.యు. రాష్ట్ర కార్యదర్శి పి. అరుణ్ కుమార్



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** ఉంద్యాల గ్రామపంచాయతీ వర్కర్లతో మంగళవారం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐ. ఎఫ్. టి .యు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూలి ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు, ఉద్యోగులు సంఘటితంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమ్మె పోరాటాన్ని ఎక్కు పెట్టారన్నారు. ఈ నేపథ్యంలో దేశానికి గ్రామాలు మూల స్తంభాలుగా ఉన్న అలాంటి గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్స్, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేని కారణంగా దినదిన గండంగా బతుకుతున్న కార్మిక వర్గాన్ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ తో రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీలో సుమారు 60000 మంది కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతుంటే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ద్రోహులుగా మిగులుతూ అతి తక్కువ వేతనాలు అమలు చేసి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి కోర్టు తీర్పు అమలు చేస్తామని చెప్తూ సుప్రీంకోర్టు, హైకోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మొట్టికాయలేసిన మునిసిపల్స్ వర్కర్స్ ఇస్తున్న వేతనం గ్రామపంచాయతీ కార్మికులకు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు రాష్ట్ర ప్రభుత్వం పిఎఫ్, ఇఎస్ఐ, గ్రాటియిటి చట్టాల అమలు చేస్తూ మునిసిపల్ లోఅమలు చేస్తున్న జీవో 60 ప్రకారమైన కనీస వేతనాలు వెంటనే అమలుకు డిమాండ్ చేశారు .మల్టీపర్పస్ వర్కర్స్ జిఓ 51 వెంటనే రద్దు చేయాలని, ఇన్సూరెన్స్ కల్పించాలని , వివిధ క్యాటగిర్ల ప్రకారం విధులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రవేట్కరిస్తూ వ్యవస్థలను పెట్టుబడిదారులకి అప్పగించడానికి పూనుకున్నది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ రంగాలను ప్రోత్సహిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా బ్రిటిష్ కాలం నాటి 12 గంటల పనిచేసేట్టు చట్టాలు తేవడానికి బిజెపి ప్రభుత్వాలు కుట్ర పండుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, మూడు రైతుల నల్ల చట్టాలను పూర్తిగా రద్దుచేసి, రైతాంగానికి ఎంఎస్పి చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మె విజయవంతం కై అన్ని వర్గాల ఉద్యోగులు, ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు , కార్మికులు, సమస్త రైతాంగం, వ్యవసాయ కార్మికులు మహిళలు ,నిరుద్యోగులు, అందరు పాల్గొని ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఐ.ఎఫ్.టి. యు. జిల్లా నాయకులు వెంకటేష్ గౌడ్, గ్రామపంచాయతీ మండల, గ్రామ నాయకులు రవి, వినోద్, పెంటన్న, లక్ష్మి శ్రీను ,లాజర్ ,సాయి, తిరుమలేష్.తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస పద్మావతి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంతారాసింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి ప్రైవేట్ కళాశాలలో ప్రాక్టికల్ పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర వేయి రూపాయలు వసూలు చేసుకుని లక్షల రూపాయల అవినీతికి పాల్పడిన యజమాన్యం పైన కేసులు పెట్టి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కాలర్షిప్ పేరుతో కాలేజీలో అడ్మిషన్ చేసుకొని అడ్మిషన్ అయిన తర్వాత విద్యార్థులకు భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు ఇవ్వకుంటే మీకు ప్రాక్టికల్ ఎగ్జామ్ లో ఫెయిల్ చేస్తా మీ జీవితం నాశనం అయితది అని భయభ్రాంతులకు గురిచేసి 1000 రూపాయలు వసూలు చేస్తున్నారని . ప్రతి సంవత్సరం కూడా ఇలాగే డబ్బులు వసూలు చేస్తున్నారని కాలేజీ అడ్మిషన్ ఫీజు పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర రెండు వేల రూపాయలు వసూలు చేశారని తక్షణమే జిల్లా అధికారులు కాలేజీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వాళ్ళ డబ్బులు వాళ్ళకు అప్పజెప్పించి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భానుచందర్ శివ లక్ష్మణ్ దినేష్ శివ మనోహర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దైవదర్శనానికి వెళుతున్న బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు స్వాగతం

### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్ :** బీహార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు శ్రీశైలం దేవస్థానం సందర్శనకు వెళుతున్న సందర్భంలో అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలోని వనమాలిక గెస్ట్ హౌస్ లో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి స్వాగతం పలికారు నల్లమలలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల చరిత్ర. శ్రీశైలం దేవస్థానం విశిష్టతను వివరించారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలను బడికి పంపించాల్సిన బాధ్యత తల్లులదే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పిల్లలను బడికి పంపించాల్సిన బాధ్యత తల్లులదే అని జిల్లా ఎస్పీ రితిరాజ్ అన్నారు. మంగళ వారం కెటి దొడ్డి మండలంలో రైతు వేదికలో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి తల్లుల సంఘం సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు. ఎంవి ఫౌండేషన్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ పిల్లలను చదివించినపుడే సమాజంలో గౌరవం ఉంటుంది అన్నారు. కెటి దొడ్డి మండలం ఎంపిపి మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లలకు పెళ్లి చేస్తే ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. పిల్లలకు పెళ్లిళ్లు చేస్తే చట్ట రీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిపిఓ నరసింహ 30 గ్రామాల నుండి తల్లుల సంగం సభ్యులు రావడం పాల్గొన్నారు. అనంతరం మండల్ స్థాయి తల్లుల సంగం ఏర్పాటు చేశారు. కన్వీనర్ గా సవిత, కో కన్వీనరగా గీత, నందినే నుండి ఎన్నుకున్నారు. మొత్తం 12 మందితో కమిటీ వేయడం ఏర్పాటు చేశారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**కృష్ణ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో (నేడు) బుధవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ పూర్ణిమ పాటిల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ యశోదమ్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఈ సమావేశానికి ఎంపిటిసి లు,కొ ఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని కోరారు.

## నూతన ఎస్సైగా ప్రమాణ స్వీకారం చేసిన ధరూరు మండలం సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్



**ధరూర్, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధరూర్ ఎస్సై విజయ్ కుమార్ ను ధరూర్ కాంగ్రెస్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చంతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి నరేందర్ రెడ్డి కుర్వ శ్రీనివాసులు రామిరెడ్డి జాకీర్ నాగన్న యూత్ కాంగ్రెస్ నాయకుడు దేవన్న టైలర్ సురేష్ ధరూర్ మండల కేంద్రం చెందిన నాయకులు అందరూ కలిసి సన్మానించడం జరిగింది.

## గోపాలపేట ఎస్సైగా హరిప్రసాద్



**గోపాలపేట మేజర్న్యూస్:** గోపాలపేట మండల ఎస్సైగా హరిప్రసాద్ బాధ్యతలు తీసుకున్నారు గతంలో పెద్దమందడి మండల ఎస్సైగా పనిచేస్తూ గోపాల్పేటకు బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఎస్ఐకి శాలువా కప్పి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రావు బుద్ధారం గ్రామానికి చెందిన రాచాల ఎల్లగౌడ్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం ప్రవీణ్ కుమార్ రాములు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి జహీర్ మధుకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై గా బాధ్యతలు తీసుకున్న నాగన్న కి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజక వర్గ కేంద్రంలో నూతన ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న నాగన్న సోమవారం పదవీ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారికి జిల్లా ప్రధాన కార్యదర్శివై కిషన్ రావు మర్యాదపూ ర్వకంగా కలిసి పూల బుకే మరియు శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డోకూరు మాజీ సర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ ఎస్సైగా యం సంతోష్



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ పోలీస్ స్టేషకి యం సంతోష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. శాంతినగర్ పోలీస్వారుస్వాగతంపలికి ఆహ్వానించారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్ :** నర్వ మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ 73 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి, ఆర్ఐ కృష్ణారెడ్డి ఎంపీపీ జయరాములు శెట్టి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎస్ చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణ్, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీల సంఘం వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ నిరాజ్, ఎంపీ టీసీ సుధాకర్ రెడ్డి, జగదీష్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలు : యంపీడీఓ శ్రీనివాస్

**నవాబ్పేట మేజర్న్యూస్:** నేటి నుంచి ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య వారోత్సవాలను జరుపుకోవాలని అధికారికంగా యంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పారిశుద్ధ్య వారోత్సవాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్లు తమ గ్రామ సమీపంలో ఉన్న వాడవాడలు శుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు.చెత్త లేకుండా ఊడ్చి నీటి గుంటలు, పూడ్చి, ఖాళీ ప్రదేశాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు.అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాల,బస్ స్టాప్ లు ఆరోగ్య కేంద్రాలలో క్రమం తప్పకుండా శుభ్రంగా ఉంచుకోవాలి అని తెలిపారు.శిథిలావస్థలో ఉన్న ఇళ్ళు భవనాల చెత్తను తొలగించాలని సూచించారు.దోమల నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు.ఇంకుడు గుంతలను కమ్యూనిటీ సోక్ ఫీట్స్ ఏర్పాటు చేసి నిటి నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం నేటి నుండి 14వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం పకడ్బందీగా అమలు చేసేందుకు ఉన్నతాధికారులు ఏ సమయంలో అయినా తణిఖీ చేస్తారని జిల్లా కలెక్టర్ ఆదేశించారు అని అన్నారు.

## శ్రీనివాస పద్మావతి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలి - ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్



**నాగర్కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారా సింగ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంలో ఉన్న శ్రీనివాస పద్మావతి ప్రైవేట్ కళాశాలలో ప్రాక్టికల్ పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర వేయి రూపాయలు వసూలు చేసుకుని లక్షల రూపాయల అవినీతికి పాల్పడిన యజమాన్యం పైన కేసులు పెట్టి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు స్కాలర్షిప్ పేరుతో కాలేజీలో అడ్మిషన్ చేసుకొని అడ్మిషన్ అయిన తర్వాత విద్యార్థులకు భయభ్రాంతులకు గురిచేసి మీరు డబ్బులు ఇవ్వకుంటే మీకు ప్రాక్టికల్ ఎగ్జామ్ లో ఫెయిల్ చేస్తా మీ జీవితం నాశనం అయితది అని భయభ్రాంతులకు గురిచేసి 1000 రూపాయలు వసూలు చేసుకోవడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా ఇలాగే డబ్బులు వసూలు చేస్తున్నారు కాలేజీ అడ్మిషన్ ఫీజు పేరుతో ప్రతి విద్యార్థి దగ్గర రెండు వేల రూపాయలు వసూలు చేశారు కావున తక్షణమే జిల్లా అధికారులు కాలేజీ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వాళ్ళ డబ్బులు వాళ్ళకు అప్పజెప్పించి కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భానుచందర్ శివ లక్ష్మణ్ దినేష్ శివ మనోహర్ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నిలువురాళ్ళు విద్యా మాసపత్రిక ఆవిష్కరణ



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముడుమాల్ లోని చరిత్రగల పూరతన శిలయుగపు నిలువు రాళ్ళు విద్యామాస పత్రికను నిలువు రాళ్ళు వద్ద మంగళవారం మండల విద్యాధికారి ఎం.వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్ర సంబంధించిన రహస్యాలను దాచుకున్న అపురూప శిల యుగపు వేధశాలగా ఈ ముడుమల్ నిలువు రాళ్ళు ప్రాంతం సంతరించుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ నోడల్ అధికారి నిజముద్దీన్, కాంప్లెక్స్ అధికారులు కే.శంకర్, సి.నాగరాజు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఢీ.శేఖర్ ,రామ్ రెడ్డి, శ్రీనివాస్ రావు, ఆశప్ప ,ఈరన్న, ఉపాధ్యాయులు నల్లే శివరాజ్, డి. అర్జున్, శ్రీనివాసరావు, సిఆర్పి లు అమీన్ రెడ్డి, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని కర్ని ప్రాథమిక అరోగ్య కేంద్రంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాలరావు, ఆదేశాల మేరకు బి.బి.బి.సి, మేంటర్ రేణుక అనిత ఆధ్వర్యంలో మహిళభివృద్ధి మరియు శిశు సంక్షేమా శాఖ, బేటి బచావో బేటి పడావో ఆశ డే కార్యక్రమం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మేంటర్ రేణుక అనిత మాట్లాడుతూ గ ర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిరోధక చట్టం 1994 గురించి అవగహన కల్పించడం జరిగింది. పడిపోతున్న లింగ నిష్పత్తిని నిలువరించడానికి పరిజ్ఞానాన్ని దుర్వినియేగం చేయకుండా ఉండేందుకు ఈ చట్టాన్ని రుపోందించారు.అని లింగ నిర్ధారణ పరిక్ష చేసిన వారికి చట్ట పరమైన చర్యలు ఉంటాయి అని అన్నారు. ఎక్కడైన బాల్య వివాహలు జరిగితే సమచారం ఇవ్వాలని అమ్మాయిలు చదువు మధ్యలో మానివేసిన అమ్మాయిలను ఓపెన్ స్కుల్ లో చేర్పిస్తాం అని అలా ఎవరు అయిన ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.విరోజ తిరుపతి వినోద్ కుమార్ నసిర బేగం హబిబ్, ఏ.యన్.యంలు అశ వర్కర్ల్ మరియు అంగన్ వాడి టీచర్లు పాల్గోన్నారు.

## మూసాపేట వైన్స్ షాపులో దొంగతనం



**మూసాపేట్ మేజార్ న్యూస్ :** మూసాపేట మండల పరిధిలోని సంకల్ మద్ది గ్రామ శివారు వేముల రోడ్డులో గల కార్తీక్ వైన్స్ లో సోమవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు వైన్స్ షట్టర్ తాళాలు పగలగొట్టి మందు కాటానులను ఎత్తుకెళ్లారని పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు వెంటనే పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుజాత పరిశీలించి వైన్ షాప్ యజమాని విచారంచగ షాప్లో 8 లక్షల విలువైన మద్యాన్ని దొంగిలించారని వైన్స్ యజమాని జితేందర్ తెలిపారు.సోమవారం సాయంత్రం మద్యం లోడ్ వచ్చిందని వచ్చిన రోజు రాత్రికి మద్యాన్ని దొంగిలించారు అని అన్నారు. అందులో గల సీసీ కెమెరాలు ధ్వంసం చేసి హార్డ్ డిస్క్ ను తీసుకెళ్లారని. స్థానిక ఎస్సై సుజాత తెలిపారు సంఘటన స్థలాన్ని. క్రైమ్ బ్రాంచ్ సిఐ రాజేంద్రప్రసాద్ వచ్చి ఆధారాలను సేకరించారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## సెల్ ఫోన్లను అందజేసిన అలంపూర్ పోలీసులు



**అల్లంపూర్ మేజర్న్యూస్:** సెల్ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు మంగళవారం రోజు అల్లంపూర్ ఎస్సై ఏ నాగరాజు పోలీసులు లబ్ధిదారులకు అల్లంపూర్ పోలీస్ స్టేషన్లో సెల్ఫోన్లను అందజేశారు. గతంలో అనుకోకుండా తమ సెల్ ఫోన్ లను పోగొట్టుకున్న వివిధ కారణాలతో తప్పిపోయిన సెల్ఫోన్లను అల్లంపూర్ పోలీసుల చాకచక్యంతో సెల్ ఫోన్లను గుర్తించి సెల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులైన నలుగురికి తమ సెల్ ఫోన్ లను అందజేశారు. ఎవరైనా బాధితులు అనుకొని సంఘటనలతో పోగొట్టుకున్న సెల్ ఫోన్ల వివరాలను సంబంధిత పోలీస్ స్టేషన్లో వివరాలతో ఫిర్యాదు చేయవచ్చని అలంపూర్ ఎస్సై ఈ నాగరాజు తెలిపారు. పోగొట్టుకున్న సెల్ఫోన్ లబ్ధిదారులకు తమ ఫోన్లను మంగళవారం రోజు పోలీస్ స్టేషన్లో అందజేయడంతో లబ్ధిదారులు ఎస్సై కు పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు ,సుంకన్ బాబు ,మహేష్, తదితరులు ఉన్నారు.

## ఐదేళ్ల తర్వాత ఆచూకీ.. కుటుంబ సభ్యులకు అప్పగింత



**ఉండవెల్లి, మానోపాడు మేజర్ న్యూస్:** ఐదేళ్ల క్రితం తప్పిపోయిన తమిళనాడు రాష్ట్రం మదురై నగరం పలంగనాథం కు చెందిన సురేష్ లింగస్వామి (48) ఆచూకీ మానోపాడు మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం లభించింది. సోమవారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన పాండియన్ లింగస్వామి తన కుటుంబ సభ్యులతో కార్లో మానవపాడు గ్రామానికి చేరుకున్నాడు.తన అన్న సురేష్ లింగస్వామిని చూసి కంటతడి పెట్టి రోదించారు. కరోనా కన్నా ముందు ఐదేళ్ల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయి ఈరోజు ఇలా ప్రత్యక్షం కావడం ఆ దేవుడు ఇచ్చిన గొప్పవరమని వాపోయారు. ఎప్పుడో చనిపోయి ఉండవచ్చునని అనుకున్నామని, మానోపాడు గ్రామస్తులు ఆచూకీ చెప్పి తన అన్నను అప్పజెప్పరని సంతోషం వ్యక్తం చేసి గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు. సురేష్ లింగస్వామి లారీ డ్రైవర్ గా జీవించే వాడని ఒక చిన్న ప్రమాదంలో మతిస్థిమితం కోల్పోవడంతో ఈ విధంగా దారి తప్పి ఇక్కడికి వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఏది ఏమైనా రెండు నెలలుగా మా అన్నయ్య మతిస్థిమితం కోల్పోయి గ్రామంలో తిరుగుతూ కనిపించిన గ్రామస్తులు భోజనం పెట్టి చూసుకోవడం సంతోషదాయకమన్నారు.

## మాజీ టీటీడీ బోర్డు సభ్యులు మన్నే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మాజీ టీటీడీ బోర్డు సభ్యులు మన్నే జీవన్ రెడ్డి ఢిల్లీలో కేసీ వేణుగోపాల్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క , ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవి వంశీచంద్ రెడ్డి ఎంఎల్ఏ లు శ్రీనివాస్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి, జిల్లా నాయకులు ఎన్పీ వెంకటేష్, రాఘవేంద్ర రాజు జంగమయ్యపల్లి సర్పంచ్ వెంకటేష్ ఉన్నారు.

## జూరాల బృందావనం గార్డెన్ అభివృద్ధికి వినతిపత్రం అందజేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల



**గద్వాల** దేశ రాజధాని ఢిల్లీలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి , ఎంపీ రాములుతోలి కలిసి నేషనల్ టూరిజం సెక్రటరీ విద్యావతి గద్వాల నియోజక వర్గం లో నిర్మిస్తున్న జూరాల బృందావన్ గార్డెన్ అభివృద్ధికి తొడ్పాటు అందించాలని నేషనల్ టూరిజం సెక్రటరికి వినతి పత్రం అందజేశారు. ధరూర్ ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్ బీ గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం రేవులపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న జూరాల ప్రాజెక్టు దగ్గర నూతనంగా నిర్మిస్తున్న బృందావన్ గార్డెన్ను స్వదేశి దర్శన్ పథకంలో భాగంగా అభివృద్ధి పనుల నిమిత్తం మరో 84 కోట్ల రూపాయలు కేటాయించాలని మూడు రాష్ట్రాలతో సంబంధం ఉన్న నడిగడ్డకు చారిత్రత్మాకత కలిగిన విద్యాత్గద్వాలకు గద్వాల పట్టు చీరలకు, ప్రాచీన కోటలకు, కృష్ణనది పరివాహక ప్రాంత దేవాలయాలకు, పర్యాటక ప్రదేశాలకు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నందున పర్యాటక అభివృద్ధిని పెంపొందించుటకు పర్యాటకుల సౌకర్యార్థము బృందావన్ గార్డెన్ అభివృద్ధి నిమిత్తం నిధులను మంజూరు చేయాలనీ జాతీయ టూరిజం సెక్రటరీగారికి వినతిపత్రం అందజేశారు, దీనికి గాను సెక్రటరీ సానుకూలంగా స్పందించడం జరిగింది.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘమని, వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులకు, సిబ్బందికి ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా కాయితి ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతి లో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైనదని, కరోనా కష్ట కాలంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని అన్నారు, ప్రజారోగ్య పరిరక్షణకు పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికులు దైవ సమానులని, వారికి కాంగ్రెస్ పార్టీ, తాను ఎల్లప్పుడూ అండగా ఉండి సమస్యలు పరిష్కారిస్తానని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో తాండ్ర గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## నేటి నుండి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి

**నారాయణపేట మేజర్ న్యూస్ :** నేటి నుండి అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తెలిపారు. ఈ సంధ్బంగా అయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 7 నుండి 14 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో రోడ్ల డ్రైనేజీల పరిశుభ్రత, చెత్త తొలగించుట, ఫాగింగ్ చేయుట, మొక్కలకు నీరు పోయుట, డ్రై డే తదితర కార్యక్రమాలు రోజువారి ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి - కలెక్టర్

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి ఎం .సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశహాలు నందు గద్వాల, ఆలంపూర్ నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 255 గ్రామపంచాయతీలకు 101 మంది మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, ఈనెల రెండవ తేదీన వీరు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఈనెల 7 నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టాలపై ప్రత్యేక అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజా ప్రతినిధులు లేని లోటు కనపడకుండా పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో నిత్యం జరిగే పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని, మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించాలని, హరితహారం క్రింద నాటిన మొక్కలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నర్సరీల నిర్వహణపై దృష్టి సారించాలని, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్వహణ, విద్యుత్ దీపాల ఏర్పాటు పై పర్యవేక్షించాలని తెలిపారు. ప్రతి రెండు నెలలకు జరిగే గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు అధ్యక్షత వహించి ఆదాయ వ్యయాలపై సమీక్షించాలని, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపొందించి (ఇ గ్రామ స్వరాజ్ పోర్టల్) లో నమోదు చేయాలని, ఫిబ్రవరి 28 వరకు 100 శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎండా కాలం రాబోతున్నందున త్రాగునీరు సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీలలో అక్రమ వెంచర్ల ఏర్పాటుపై దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ గ్రామ పంచాయతి యొక్క ప్రధాన బాధ్యతల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతి అధికారి పవర్ పాయింట్ ప్రాజెక్టు ద్వారా గ్రామ పంచాయతి విధులు, విదానాలపై వివరించారు. జిల్లా గ్రామీణ అభివృధి అధికారి ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనుల గురించి వివరించారు. ఈ సమావేశం లో జిల్లా పంచాయతీ అధికారి శ్యాం సుందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమా దేవి, జాడ్ పి సిఇఓ కాంతమ్మ , ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవికాలం దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే

### - అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఎవరికి కేటాయించిన గ్రామపంచాయతీ లలో వారు ప్రత్యేక అధికారులు ప్రతిరోజు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అందుబాటులో ఉంటూ పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలి. అచ్చంపేట నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన గ్రామపంచాయతీ ప్రత్యేక, మండల అచంపేట డివిజన్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో నిర్వహించా రు ఈ కార్యక్రమానికి హాజరైన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలను ప్రత్యేక అధికారులు శ్రద్ధ పెట్టి పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు రానున్న వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని కోరారు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అధికారులు కృషి చెయ్యాలని సూచించారు అధికారులకు కేటాయించిన గ్రామాలకు వెళ్లకుండా నిర్లక్ష్యంగా వహిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు అధికారులు గ్రామాలకు వెళ్లి ప్రజలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కారం చూడాల్సిన బాధ్యత మండల డివిజన్ అధికారులు పై ఉందన్నారు ప్రతి ఒక్కరూ ప్రజా పాలనలో భాగస్వాములై ప్రజలకు మెరుగైన పాలన అందించాలనారు కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం .డీఎల్పివో వెంకటయ్య. జెడ్పీటీసీ మంత్రీయా నాయక్. అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాండెడ్ లేబర్ హక్కులు అమలు జరిగేలా చర్యలు చేపట్టాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**నారాయణపేట మేజర్‌న్యూస్:** బాండేడ్ లేబర్ హక్కులు అమలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని నర్వ మండలంలోని చెరకు తోటల్లో పనిచేస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుల వివరాలు సేకరించాలని జిల్లా కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. అలాగే ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల వివరాలతో పాటు వారిని తీసుకువచ్చే మధ్య వ్యర్తుల వివరాలను అందజేయాలన్నారు. జిల్లాలో మొత్తం ఎన్ని ఇటుక బట్టీలు ఉన్నాయి ? అక్కడ పనిచేసే కార్మికులు ఎంతమంది? అక్కడ కార్మికుల పిల్లలు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. వారి పూర్తి వివరాలతో సమగ్ర నివేదిక తనకు ఇవ్వాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. ఇతర రాష్ట్రాలలో పని చేస్తున్న మన జిల్లాకు చెందిన వలస కార్మికుల వివరాలను సేకరించాలన్నారు. సబ్ డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మక్తల్, ఊట్కూర్ మండలాలలో పత్తి పొలాల్లో బాల కార్మికులు పని చేస్తున్నారా ? అని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ ను కలెక్టర్ ప్రశ్నించారు. అయితే జిల్లాలో ఒక్కప్పుడు పత్తి విత్తనాల సాగు చాలా ఉండేదని, ఇప్పుడు లేదని, బాల కార్మికులు కూడా లేరని జాన్ సుధాకర్ తెలిపారు. సమావేశంలో బెంగళూర్ నుంచి వచ్చిన ఎన్ జి వో ప్రతినిధి శాబిన్ బాండెడ్ లేబర్ యాక్ట్, విముక్తి పొందిన శ్రామికులకు ఆర్థిక వెసులుబాట్లు, పునరావాసాలను కల్పించే ప్రమాణ పూర్వక చర్యలను క్లుప్తంగా వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మయా%శీ%క్ మిత్తల్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, డీఎస్పీలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, జిల్లా కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్‌కి వాటర్ ట్యాంక్ వితరణ



**నాగర్‌కర్నూల్, మేజర్,న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీలో ఉన్న శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలకు మంచినీటి సౌకర్యం కొరకు లయన్స్ క్లబ్ వారు వాటర్ ట్యాంక్ వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు కోరిక మేరకు వాటర్ ట్యాంక్ బహుకరణ చేయడం జరిగిందని భవిష్యత్ లో కూడా పాఠశాల కు ఇతర అవసరాలకు కూడా తోడ్పాటు అందిస్తామని నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ శిశుమందిర్ ను చక్కగా నడిపిస్థు విద్యార్థుల కు చదువుతో పాటు దేశభక్తి, సంస్కారం నేర్పుతున్న ఉపాధ్యాయులను అభినంది%శీ% చారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి,మాజీ గవర్నర్ రాధాకృష్ణ,సభ్యులు, అమరేందర్ రెడ్డి, తెప్ప శ్రీను, ప్రేమకుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : కేటిదొడ్డి, గట్టు, రాజోలి,
మానవపాడు, మల్దకల్, ఇటిక్యాల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు
సంప్రదించాల్సిన నెంబరు
8008622757